కొనసాగుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం


కుంటలో ఆయిల్‌బాల్స్ వదులుతున్న సిబ్బంది

ఎల్‌బీనగర్: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎల్‌బీనగర్ సర్కిల్-3లో పలు కాలనీల్లో కార్పొరేటర్లు, అధికారులు పర్యటించారు. మూసీ నదిలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగింప జేశారు. నాగోలు డివిజన్‌లో బండ్లగూడ ప్రధాన రహదారి, మన్సూరాబాద్ డివిజన్‌లోని పెద్ద చెరువు వద్ద వ్యర్థాలను తొలగించారు. అనంతరం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో హరిహరపురం కాలనీ ఫారెస్ట్ వద్ద దోమల నివారణకు ఆయిల్ బాల్స్‌ను వదిలారు. ఈ కార్యక్రమంలో డీసీ యాదయ్య, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, అధికారులు దివ్యజ్యోతి, లావణ్య, బలరాం, యాదగిరి, మేధా, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బైరామల్‌గూడ చెరువు వద్ద..

చంపాపేట: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని చంపాపేట డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛదనం..పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం డివిజన్ పరిధిలోని బైరామల్‌గూడ చెరువు వద్ద ఇరిగేషన్ అధికారులచే ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కల పెంపకంపై అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ డీసీ జకియా సుల్తానా, శానిటేషన్ డీఈ వెంకటేష్, అధికారులు సత్యనారాయణ, శ్రీనివాస్, నాయకులు విజయ్, శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి


ఐఎస్‌సదన్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్

సైదాబాద్: అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని యాకత్‌పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ సూచించారు. బుధవారం ఆయన కార్పొరేటర్ జంగం శ్వేతమధుకర్‌రెడ్డి, పలు శాఖల అధికారులతో కలిసి ఐఎస్‌సదన్‌లోని పూర్ణోదయాకాలనీ, లక్ష్మీనగర్, వాణీనగర్, కృష్ణానగర్, సింగరేణి కాలనీల్లో పర్యటించారు. పూర్ణోదయా, సింగరేణి కాలనీల్లో నాలా నిర్మాణ పనులు, పలు కాలనీల్లో నిర్మించాల్సిన సీసీ రోడ్ల పెండింగ్ పనులను త్వరలో పూర్తి చేయాలని కార్పొరేటర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఈఈ ఏకాంబరం, డీఈ దేవేందర్, ఏఎంసీ వసీవుద్దీన్, ట్రాన్స్‌కో ఏఈ విజయ్‌కుమార్, సత్యనారాయణ, హార్టీకల్చర్ మేనేజర్ సుష్మ, ఎంటమాలజీ ఏఈ భారతి, బీజేపీ భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

లింగాల భిక్షపతిగౌడ్ సేవలు చిరస్మరణీయం

నాగోలు: రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దివంగత లింగాల భిక్షపతి గౌడ్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. బుధవారం నిర్వహించిన భిక్షపతి గౌడ్ దశదినఖర్మ కార్యక్రమంలో స్పీకర్‌తో పాటు ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం పాల్గొని భిక్షపతి గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. డీసీసీ అధ్యక్షుడిగా క్రమశిక్షణతో కాంగ్రెస్ పార్టీకి ఉత్తమ సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్, నాగోలు మాజీ సర్పంచ్ గోల్కొండ మైసయ్య, మాజీ జెడ్పీటీసీ కృష్ణ గౌడ్, లింగాల నాగేశ్వరరావు, నాగోల్ సుధాకర్ చారి, కట్టా ఈశ్వరయ్య గౌడ్, చిరంజీవి, వెంకటేష్ గుప్తా పాల్గొన్నారు.


భిక్షపతి గౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్

మార్గం రాజేష్‌కు సేవారత్న పురస్కారం


పురస్కారం అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

దిల్‌సుఖ్‌నగర్: వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు చేస్తున్న వారికి, కళాకారులకు ఎస్‌ఎల్‌పీ చారిటబుల్ ట్రస్టు-ఎస్‌జేపీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పురస్కారాలు అందజేశారు. బుధవారం నగరంలో నిర్వహించిన కార్యక్రమానికి టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై ఆర్‌కేపురంలోని అనాథ విద్యార్థి గృహ అధ్యక్షులు మార్గం రాజేష్‌కు సేవారత్న పురస్కారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాల అనాథ పిల్లలకు మార్గం రాజేష్ అందిస్తున్న సేవలు అమోఘమన్నారు. నిస్వార్థంగా, స్వచ్ఛందంగా మార్గం రాజేష్ చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసిన కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎల్‌పీ చైర్మన్ లక్ష్మి ప్రసన్న, ఎస్‌జేపీ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీధర్, కార్యదర్శి వెంకట్, ప్రముఖ ప్రజా గాయకులు ఏపూరి సోమన్న పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

నాగోలు: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించి త్వరగా పూర్తి చేయాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ అన్నారు. కొత్తపేట డివిజన్ శ్రీనాగేశ్వర్‌నగర్ కాలనీలో రూ. 52 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను బుధవారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీ వాసులకు ఇబ్బంది కలగకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ మాత్రునాయక్, కాలనీ అధ్యక్షుడు రాంనాథ్ రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, కొత్తపేట డివిజన్ బీజేపీ అధ్యక్షుడు మంచి రాజేష్, గట్టు మహేష్ పాల్గొన్నారు.


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

మ్యాన్‌హోల్‌కు మూతలేదు..
అధికారులకు ధ్యాస లేదు



విజయవాడ జాతీయ రహదారి సహారా రోడ్డు చౌరస్తా సమీపంలో ఎంగ్రాండ్ హోటల్ వద్ద ఉన్న మ్యాన్‌హోల్‌కు మూత లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. అక్కడ ఎలాంటి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయలేదు. నిత్యం ఈ మార్గం మీదుగా వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు, పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు.

-మన్సూరాబాద్

అవగాహనకు సైకిళ్లు!



నాగోలు చౌరస్తాలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

- మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలపై విస్తృత ప్రచారం
- ప్రజల భద్రతే లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్‌కు శ్రీకారం

నాగోలు: రోజు రోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల క్రయవిక్రయాలను అరికట్టడానికి ప్రచారమే ప్రధాన ఆయుధంగా రాచకొండ పోలీసులు అవగాహన అస్త్రాలను ఉపయోగిస్తున్నారు. ప్రజల్లో శాంతి భద్రతను పెంపొందించడానికి ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇటీవల రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఆదేశాలతో ఎల్‌బీనగర్ వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతి రోజు రద్దీగా ఉండే ప్రాంతాలకు వెళ్లి మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, లోన్‌యాప్‌లలో జరిగే మోసాలపై ప్రజలకు వివరిస్తున్నారు. సైబర్ నేరస్తులు అమాయక ప్రజలకు ఆసరాగా చేసుకుని మాయ మాటలు చెప్పి మోసాలకు పాల్పడుతూ ఆర్థికంగా తీవ్రంగా నష్టం కలిగిస్తున్నారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రధాన చౌరస్తాలలో నాగోలు పోలీస్ స్టేషన్, చైతన్యపురి వనస్థలిపురం, హయత్‌నగర్, సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధి వివిధ కాలనీల్లో వివిధ చౌరస్తాలో పోలీసులు నిత్యం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

బస్టాప్‌లు, కూడళ్లలోనూ..

ప్రజలకు పోలీసింగ్‌ను మరింత చేరువ చేయడానికి సైకిల్ పెట్రోలింగ్‌ను ఇటీవల రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు మహిళా పోలీసులు సైకిళ్లపై తిరుగుతూ బస్టాపులు, చౌరస్తాలో ఉన్న విద్యార్థినులు, మహిళలకు తాము ఉన్నామన్న భరోసా కల్పిస్తున్నారు. ఎలాంటి ఆపద ఎదురైతే వెంటనే పోలీసులు, షీ-బృందాలకు సమాచారం ఇవ్వాలంటూ సూచిస్తున్నారు.

పాఠశాలలు, కళాశాలల వద్ద..

ఎల్‌బీనగర్ జోన్ పరిధిలోని వివిధ ప్రధాన చౌరస్తాలో మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలు నిరోధానికి కళాశాలలు, పాఠశాల వద్ద పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సైబర్ నేరాలు ఎలా జరుగుతున్నాయి.. వాటి బారిన పడకుండా తీసుకునే జాగ్రత్తలు, పోలీసులకు సమాచారం ఇద్దే విధారం తదితర వాటి గురించి వివరిస్తున్నారు. మాదక ద్రవ్యాలను అరికట్టడానికి బస్టాప్‌లు, కూడళ్లలో బ్యానర్లతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

భద్రత కల్పించడమే లక్ష్యం..



మాదక ద్రవ్యాల బారిన పడిన యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. యువత అటువైపు వెళ్లకూడదనే లక్ష్యంతో సీపీ సుధీర్‌బాబు ఆదేశాలతో అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నాం. ఎక్కడైనా మాదక ద్రవ్యాల క్రయవిక్రయాలు జరిగితే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషనలకు, లేదా 8712662666, 8712662723 నంబర్లకు సమాచారం ఇవ్వాలి.

-సుధీర్ కృష్ణ, ఇన్‌స్పెక్టర్ నాగోలు

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు



దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు..

టమోటా రూ.27, వంకాయ రూ.33, బెండ రూ.28, పచ్చిమిర్చి రూ.80, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.35, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.23, క్యారెట్ రూ.35, దొండ రూ.37, ఆలుగడ్డ రూ.38, ఉల్లిగడ్డ రూ.36, గోకరకాయ రూ.35, దోసకాయ రూ.15, సొరకాయ రూ11, పొట్లకాయ రూ.15, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.65, అర్వి రూ.40, మునగ రూ.40, చిలుకడ దుంప రూ.45, బీట్‌రూట్ రూ.23, కీర రూ.25, బీన్స్ రూ.60, క్యాప్సికమ్ రూ.45.

ఈ ధరలు గురువారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు



సైదాబాద్: ఆస్మాన్‌ఘడ్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈ హన్మంత్‌రెడ్డి తెలిపారు.

మధ్యాహ్నం 1 నుంచి 2 వరకు..

ఎస్‌ఎస్‌ఆర్ లైబ్రరీ, ఐఎస్‌సదన్ క్రాస్‌రోడ్, ఐబీపీ పెట్రోల్ పంప్, 7బీ గ్రాండ్ క్రిస్టల్ బార్, ఎస్‌బీఐ బ్యాంక్, యాయాపాషా మసీద్, అన్నా డైరీఫాం, ముంతాజా కాలనీ, భానునగర్, ఫాజిల్ మసీద్, టర్నింగ్ పాయింట్ స్కూల్, క్రీడా రోడ్, మన్సూర్ మసీద్‌పరిసర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.

'చాదర్‌ఘాట్' డీఐగా సైదులు

చాదర్‌ఘాట్: చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్‌కు డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్(డీఐ)గా సైదులు బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో మల్టీజోన్-2లో పనిచేసి చాదర్‌ఘాట్‌కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అందజేత

చైతన్యపురి: చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారికి సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బుధవారం అందజేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు నూతన టెక్నాలజీ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా తక్కువ సమయంలో 20 ఫోన్లను రికవరీ చేశామని ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో భవన నిర్మాణ కార్మికుడి మృతి

సైదాబాద్: విద్యుదాఘాతంతో భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందిన ఘటన సైదాబాద్‌లో చోటు చేసుకుంది. బిహార్‌కు చెందిన అల్లావుద్దీన్ (35) నగరానికి వచ్చి కిషన్‌బాగ్‌లో ఉంటూ భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తున్నాడు. బుధవారం అల్లావుద్దీన్ న్యూసైదాబాద్ కాలనీలో ఒక భవన నిర్మాణ పనులు చేస్తూ ఇనుపరాడ్‌ను పైఅంతస్తుకు తీసుకెళ్తుండగా విద్యుత్ తీగలకు తగలడంతో షాక్ తగిలి పడిపోయాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

చెరువుల సుందరీకరణకు చర్యలు


మాట్లాడుతున్న దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి

లింగోజిగూడ: సరూర్‌నగర్ చెరువును సుందరీకరించి ఆహ్లాదంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం సరూర్‌నగర్ చెరువు వద్ద పలు కాలనీవాసులు, జీహెచ్‌ఎంసీ సిబ్బందితో కలిసి చెత్త, గుర్రపుడెక్కను తొలగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయడంతో దోమలు వృద్ధి చెందుతాయని ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని సూచించారు. చెరువుల వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బీనగర్ సర్కిల్ డీసీ జకీయా సుల్తాన, శానిటేషన్ డీఈ వెంకటేశం, సీనియర్ ఎంటామాలజిస్ట్ రజీని, ఏఈ మణెమ్మ పాల్గొన్నారు.

అసంపూర్తి పనులతో ఇబ్బందులు



వనస్థలిపురం: వనస్థలిపురం డివిజన్ పరిధి నాగార్జున కాలనీలో డ్రైనేజీ వ్యవస్థలో భాగంగా వరదనీరు సాఫీగా వెళ్లడానికి చేపట్టిన క్యాచ్‌పిట్ నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోవడంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో ఎస్ఎస్ గ్రాండ్ కాన్ఫరెన్స్‌హాల్ ఎదురుగా గత కొన్ని నెలల క్రితం క్యాచ్‌పిట్ నిర్మాణం చేపట్టారు. ఛాంబర్‌ను నిర్మించి రెండు నెలలు గడుస్తున్నా దానిపై కప్పు వేయకపోవడంతో వర్షాకాలం వరదనీటితో ప్రమాదం పొంచి ఉందని, ఆ దారిన వెళ్లేవారు ఛాంబర్ గుంతలో పడి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ప్రజాప్రతినిధులు, అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని కాలనీ సంక్షేమ సంఘం నాయకులు నాయిని శ్రీకాంత్‌రెడ్డి ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్యాచ్‌పిట్ నిర్మాణాన్ని పూర్తి చేయించాలని కోరుతున్నారు.

వరదనీటి సమస్యను పరిష్కరించండి


అధికారులతో కలిసి మల్లికార్జుననగర్‌లో పర్యటిస్తున్న వెంకటేశ్వర్‌రెడ్డి


వనస్థలిపురం: వర్షాకాలంలో మల్లికార్జుననగర్‌లో నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ అధికారులకు సూచించారు. డివిజన్ పరిధిలోని శక్తినగర్, మల్లికార్జుననగర్ కాలనీలో బుధవారం ఆయన ఏఈలు కార్తీక్, ప్రజ్ఞతో కలిసి పర్యటించారు. కాలనీలో మోకాళ్ల లోతు నీరు నిలిచి ఇబ్బందులకు గురవుతున్నామని ఈ సందర్భంగా మల్లికార్జుననగర్ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. వరద సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ అధికారులకు సూచించారు. ఆయన వెంట నిరంజన్, ప్రేమ్‌కుమార్, నర్సిరెడ్డి ఉన్నారు.

విశ్వవిద్యాలయానికి పేరు మార్పు తగదు


మాట్లాడుతున్న కృష్ణాదిశేషు

ఎల్‌బీనగర్: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి పేరుమార్పు తగదని కేంద్ర ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు కృష్ణాదిశేషు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బీఎన్‌రెడ్డినగర్‌లోని ఆయన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పొట్టి శ్రీరాములు తెలుగు మాట్లాడేవారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరహారదీక్ష చేశారని ఇలాంటి నాయకులను భాషోద్యమ నాయకుడిగా చూడాలే తప్ప.. రాజకీయ నాయకుడిగా చూడటం తగదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందు చూపు వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకుంటున్న తరుణంలో తెలుగు యూనివర్సిటీకి ఉన్న పొట్టి శ్రీరాములు పేరును మార్చాలనుకోవడం భాషాభిమానుల మనోభావాలను గాయపరుస్తుందన్న విషయాన్ని గుర్తించాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి పేరు మార్చకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు

పేరు తొలగించడం విరమించుకోవాలి..


పాపిశెట్టి పురుషోత్తం గుప్తా

దిల్‌సుఖ్‌నగర్: తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగించడం విరమించుకోవాలని రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మీడియా కమిటీ చైర్మన్ పాపిశెట్టి పురుషోత్తం గుప్తా డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ.. అమరణ నిరాహార దీక్షతో బలిదానం చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కాపాడిన మహానీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు.

హైకోర్టు ప్రాంగణంలో హ్యాండ్లూమ్ స్టాల్ ఏర్పాటు

సైదాబాద్: జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర హైకోర్టు ప్రాంగణంలో జువైనల్ బాలలు తయారు చేసిన పలురకాల హ్యాండ్లూమ్ వస్త్రాల స్టాల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు జువైనల్ వెల్ఫేర్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మీర్జాఅలీ బేగ్ ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, తెలంగాణ జువైనల్ వెల్ఫేర్ అండ్ కరక్షనల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం హైకోర్టు ప్రాంగణంలోని సీ-బ్లాక్ వద్ద ఏర్పాటు చేస్తున్న స్టాల్‌ను స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ సుజోయ్ పాల్, జువైనల్ జస్టిస్ కమిటీ చైర్‌పర్సన్ జస్టిస్ మౌషిమి భట్టాచార్యా హాజరై ప్రారంభిస్తారన్నారు.

ఘనంగా చేనేత దినోత్సవం


జెండావిష్కరణలో పాల్గొన్న నాయకులు

నాగోలు: జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను బుధవారం పద్మశాలి సంఘం ఎల్‌బీనగర్ సర్కిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పున్న గణేష్ నేత మాట్లాడుతూ.. చేనేత కార్మికులు వృత్తిని నమ్ముకొని జీవిస్తూ కళను పరిరక్షించడమే కాకుండా అనేక కష్టాలనూ ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలు చేనేత కార్మికులకు వస్త్రాల తయారీకి కావాల్సిన ముడి సరుకు, రంగులు, మార్కెటింగ్ విషయాలలో రాయితీలు ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, రవితేజ, గుర్రం విశ్వేశ్వర్, తలాటి రమేష్, జెల్ల సూర్యకాంత్, జెల్ల జగన్నాథం, చేరిపల్లి ప్రభాకర్ పాల్గొన్నారు.

చేనేత వస్త్ర ప్రదర్శనకు ఆదరణ


మేళాలో కొనుగోలుదారుల సందడి

వనస్థలిపురం: వనస్థలిపురంలోని హెచ్‌ఎండీఏ ఓపెన్ ఆడిటోరియం గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ హ్యాండ్‌క్రాఫ్ట్ మేళా (ఎగ్జిబిషన్ అండ్ సేల్)కు ఆదరణ లభిస్తోంది. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, డిజైనర్, కాంతావర్క్, హ్యాండ్ బ్లాక్, ప్రింటెడ్ లినెన్, కలంకారీ, బెంగాల్ కాటన్, లక్నోచికాన్, బనారస్ చీరలు, మస్‌గ్రామ్ గోల్డ్ జ్యూవెలరీ, జైపూర్ బెడ్‌షీట్స్, కొండపల్లి బొమ్మలు, గాజులు, బ్యాగులు, తదితర ఉత్పత్తులు సరసమైన ధరలకే లభిస్తాయని నిర్వాహకులు అక్బర్‌అలీ తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి


వాహనదారులకు సూచనలు చేస్తున్న నర్సింహానాయక్

సైదాబాద్: వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సంతోష్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నర్సింహా నాయక్ సూచించారు. బుధవారం ఆయన ధోబీఘాట్ చౌరస్తా, ఆర్టీసీ కాలనీ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడుపుతున్న 33 మందిపై కేసులు నమోదు చేశారు. నర్సింహా నాయక్ మాట్లాడుతూ.. రహదారులపై ఇష్టానుసారంగా వాహనాలు నడిపేతే కఠిన చర్యలు తప్పవన్నారు.

పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: మన్సూరాబాద్ పెద్దచెరువు ప్రాంగణంలోని నిమజ్జన కొలను లీకేజీ పనులు బుధవారం కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.4.5 లక్షలతో లీకేజీ పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని కొలనులోని బురద మట్టిని పూర్తిగా తొలగించి మళ్లీ లీకేజీలు కాకుండా నాణ్యతతో పనులు చేపట్టాలని కోరారు. ఈ కొలనును వేసవిలో స్విమ్మింగ్ పూల్‌గా వినియోగించుకునేందుకు అధికారులతో చర్చిస్తానన్నారు. కార్పొరేటర్ వెంట రామేశ్వర్, శ్రీధర్‌గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, వేమన్‌రెడ్డి, జైపాల్ రెడ్డి ఉన్నారు.

IN THE COURT OF HON'BLE PRINCIPAL DISTRICT JUDGE AT L.B.NAGAR
G.W.O.P. No. 50 of 2024

1.Smt Veshala Sravanthi @ Bilia Sravanthi W/o late Bilia Nagaraju aged about 35 years occu: House wife,
2. Bilia Rachana D/o. late Nagaraju Aged about 10 years occu: Student,
3. Bilia Priyansha D/o late Bilia Nagaraju, Aged about 6 years, occu: Student,
Petitioner No.2&3 are Being minors Rep. by their mother Smt. Bilia Sravanthi i.e., the petitioner No.1 herein
All are R/o. H.No. 3-5-100, L.B.NAGAR
Vasu office Lane Chinthalakunta R.R District
No. 2-124, Velmineedu Village, Chityala Mandal, Nalgonda District ... Petitioner
AND
All concerned ...Respondents

NOTICE

WHEREAS the above G.W.O.P petitioner has filed by the petitioner/Guardian above to appoint Petitioner No.1 as Legal Guardian for Petitioner No.2, Petitioner No.3 and seeking permission by the Hon'ble court to alienate the share of minor Petitioner No.2, Petitioner No.3 i.e., Bilia Rachana & Bilia Priyansha and the Hon'ble Court as pleased to order for notice to the general public by way of paper publication. Any concerned person or persons claiming below scheduled property of the above named minors may present before the above said court on 29-08-2024 at 10.00 A.M. along with related documents or else this Hon'ble Court appropriate step for further proceeding as per law.

SCHEDULE PROPERTY

All that the land admeasuring 100 sq.yards equivalent to 83.61 Square meters in plot No.182(Northern part) forming part of Sy.No. 253/A, situated at Kammaguda H/o Turkayamjal Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District and bounded by:North: Plot No.182, South: Plot No. 182 (Southern Part), East: Plot No.187, West: 20' Wide Road

(BY ORDER OF THE COURT)
M/s Mekala Durgaiah (TS/[illegible]) M.A, LL.B, [illegible]
Flat no 228, L.R.T Market, Opp Vijayalaxmi Talkies, L.B.Nagar Ph No.[illegible]